www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

# జిల్లా అనుబంధం

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

Volume : 13 | Issue : 339 | Rangareddy | Editor : Yela Purushotham | 26 Thursday,February,2026 | Pages : 4+ | Price : 3/-


## ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డులు జారీపై తెలంగాణ ఉద్యోగుల సంఘం హర్షం

**పి ఆర్ సి నివేదిక సమీకరించి సవరించిన జీతాలు అమలు చేయాలి -- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి**



హైదరాబాద్, 25 ఫిబ్రవరి (నగర నిజం) :తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డులు జారీ చేయడం పట్ల తెలంగాణ ఉద్యోగుల సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ నిర్ణయం పట్ల ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికు సంఘం కృతజ్ఞతలు తెలిపింది. హెల్త్ కార్డ్ సౌకర్యాల అమలులో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఉద్యోగులు, వారి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు, ఆర్థిక భద్రత కల్పిస్తుందని సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు సంఘం గౌరవ అధ్యక్షుడు ఎ. పద్మచారి, రాష్ట్ర అధ్యక్షుడు ఎం. రవీంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి పి. కృష్ణ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి. సురేంద్ర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎస్. నర్సింగ్ రావు, సలహాదారులు పి. పవన్ కుమార్, పి. కృష్ణ మూర్తి, పి. పరమేశ్, బి. ప్రవీణ్ కుమార్ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఈ చర్య రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల్లో విశ్వాసాన్ని పెంపొందించిందని వారు పేర్కొన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారుల కమిటీ కృషిని కూడా అభినందించారు. హెల్త్ కార్డ్ పథకం సమర్థవంతంగా అమలవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. అదే సమయంలో ప్రభుత్వం త్వరితగతిన పి ఆర్ సి (పే రివిజన్ కమిషన్) నివేదికను సమీకరించి, సవరించిన జీతాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు ఎంతోకాలంగా ఈ నివేదిక కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న అన్ని మహంగాయి భత్యాలు వెంటనే విడుదల చేయాలని కూడా కోరారు. పెరుగుతున్న జీవన వ్యయాలను ఎదుర్కొనేందుకు ఇది ఉపశమనం కలిగిస్తుందని సంఘం ప్రతినిధులు వెల్లడించారు.

## తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సత్తురి ఆంజనేయులు గౌడ్



హైదరాబాద్ ఫిబ్రవరి 25 (నగరనిజం న్యూస్ );తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గా వెల్దండి గ్రామానికి చెన్దిఒన సత్తురి ఆంజనేయులు గౌడ్ నియమిర్తులైనారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి రాజ్య సభ సభ్యులు ఆర్.కృష్ణయ్య బిసి భవన్ లో జరిగిన కార్యక్రమం లో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రము లోని బిసిల సమస్యలపై ప్రతి ఒక్కరు పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. బిసి లకు 42 శతం రిజర్వేషన్ ఇస్తామని వాగ్దానం చేసిన రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, లేకుంటే రానున్న ఎన్నికల్లో బిసిల ఆగ్రహానికి గురి కావలసి వస్తుందని హెచ్చరించారు. అనంతరం ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ తనపై గల నమ్మకతో తనక్కు ఈ పదవిని అప్పగించిన ఆర్. కృష్ణయ్య కు అందుకు సహకరించిన డా. అరుణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.


## మోడీ ఇజ్రాయెల్ పర్యటన భారత్ చరిత్రపై చెరగని మచ్చ

**మల్లేపల్లి ప్రభాకర్ సీపీఐ (ఎమ్ ఎల్) జాతీయ కార్యదర్శి**



హైదరాబాద్ ఫిబ్రవరి 25 (నగరనిజం న్యూస్ );: పాలిస్తానా ప్రజలపై యుద్ధం జరుగుతున్న పరిస్థితుల్లో మన ప్రధాన మంత్రి మోడీ ఇజ్రాయెల్ పర్యటన నాకు వెళ్ళడం,సీపీఐ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి తీవ్రంగా ఖండించారు , భారత్ ప్రధాని మోడీ ఇజ్రాయెల్ పర్యట భారత్ చరిత్రలో అత్యంత చీకటి దినం గా పేర్కొన్నారు , భారత్ కు దశాబ్దాల స్వతాత్రమ్యదయ వారసత్వాన్ని, పాలస్తీనా విముక్తి పోరాటం లో చరిత్రాత్మక మద్దతును మోదీ నాశనం చేస్తున్నాడు అని విమర్శించారు యుద్ధ నేరస్తుడు ఇజ్రాయెల్ ప్రధాని బెంజి మెన్ నేతుణుతో చేతులు కలపడం సరి కాదన్నారు భారత్ దేశశీ భద్రత విషయంలో సహకరిస్తాం అనీ ప్రకటించడం న్నీ వెతిరేకించారు మోడీ ఎవరి ప్రయోజనాలకోసం వెళ్తున్నారు అని ప్రశ్నించారు ఐక్యరాజ్య సమితి తీర్మానాలకు ఆయన వ్యవహారం ఉందన్నారు ,ప్రపంచంలోని ఆ త్యధిక దేశాలు ఇజ్రాయెల్ ను బహికరేస్తే , అమెరికా ఏజెంట్ ఆయన మోడీ మాత్రం ఇజ్రాయెల్ తో రాయబారాలు నడుపటమంటే ,దేశ సర్వబౌ మదికరాలను , అమెరికా,ఇజ్రాయెల్,కళ్ళ దగ్గర పెట్టీ,వారి ప్రయోజనాలను కాపాడుతున్న నిజమైన దేశ ద్రోహి మాన భారత దేశం యొక్క ప్రధాన మంత్రి మోడీ అని సిపిఐ ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు

## ఏకాంతం నుంచి స్ఫూర్తి - రస్కిన్ బాండ్ ఆత్మకథ 'ఓ ఏకాంత జీవి బ్రతుకాట' ఆవిష్కరణ



కుత్బుల్లాపూర్, 25 ఫిబ్రవరి (నగర నిజం ప్రతినిధి): హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా 'ఓ ఏకాంత జీవి బ్రతుకాట' గ్రంథావిష్కరణ సాహిత్యవేత్తల సమక్షంలో ఘనంగా జరిగింది. ప్రముఖ ఆంగ్ల రచయిత రస్కిన్ బాండ్ రచించిన జీవితకథ 'లోన్ ఫాక్స్ డ్యాన్సింగ్' కు ఇది తెలుగు అనువాద రూపం. ఈ గ్రంథాన్ని దాసరి అమరేంద్ర తెలుగులోకి అనువదించగా, కథా ప్రపంచం ప్రచురించింది. భారతీయ సాహిత్యంలో విశిష్ట స్థానాన్ని సంపాదించిన రస్కిన్ బాండ్ ప్రకృతి, ఏకాంతం, బాల్యస్మృతులు, మానవ సంబంధాల మాధుర్యాన్ని తన రచనల్లో హృదయాన్ని హత్తుకునేలా చిత్రించారు. ఆయన ఏడు దశాబ్దాల సాహిత్య ప్రయాణం అనేక తరాల పాఠకులను ప్రభావితం చేసింది. 'లోన్ ఫాక్స్ డ్యాన్సింగ్' ఆయన జీవితం, అనుభవాలు, సృజనాత్మక ప్రయాణం, సాహిత్య మైలురాళ్లను ప్రతిబింబించిన ఆత్మకథగా విశేష ప్రశంసలు పొందింది. ఈ ఆత్మకథను తెలుగులోకి అనువదించడం సాహిత్య లోకానికి ఒక ప్రత్యేక ఘట్టమని కథా ప్రపంచం వ్యవస్థాపకుడు కిరణ్ పేర్కొన్నారు. "రస్కిన్ బాండ్ గారి అనుమతి లభించడం మా పట్ల గౌరవకరం. ఆయన భావాల లోతును, ఏకాంతపు నిశ్శబ్దాన్ని తెలుగు భాషలోనూ సజీవంగా ప్రతిబింబించే ప్రయత్నం చేశాం," అని తెలిపారు. గ్రంథావిష్కరణ కార్యక్రమానికి జాతీయ సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత జె. ఎల్. రెడ్డి, నటి--ఆతిధ్యకారిణి గాయత్రి భార్గవి, రచయిత--పత్రికా విలేఖరి సతీష్ చంద్ర, సీనియర్ జర్నలిస్ట్ రాజేశ్వరి కళ్యాణం, కుమార్ మొలుగారం తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం కేవలం పుస్తకావిష్కరణగా కాకుండా, ఆంగ్లం-తెలుగు భాషల మధ్య సాహిత్య సేతగా నిలిచింది. రస్కిన్ బాండ్ జీవన గాథ ఇప్పుడు తెలుగు పాఠకుల మనసుల్లో కొత్త ప్రకాశం నింపుతోంది.

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి
## ది సిటిజన్స్ కౌన్సిల్ అని సంస్థ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు డిమాండ్



హైదరాబాద్ ఫిబ్రవరి 25 (నగరనిజం న్యూస్ );సమాజంలో ప్రజలు తమను తాము ఎలా వ్యవస్థీకృతం చేసుకుంటు అధికారం, వనరుల కోసం ఎలా పోటీ పడతారు మరియు సామాజిక రాజకీయ సంబంధాలను ఎలా నిర్వహిస్తారో తెలిపే విధానం కొరకు ఆవిర్భవించిన సంస్థ ది సిటిజన్స్ కౌన్సిల్ అని సంస్థ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు తెలిపారు. అందులో భాగంగా వీధి విక్రేతల జీవనోపాధి రక్షణ మరియు వీధి అమ్మకాల నియంత్రణ చట్టం 2014 ప్రకారం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అంటే ప్రజలకు ఎలాంటి అవరోధాలు లేకుండా వివిధ రకాల వ్యాపార కార్యకలాపాలు ఒకే చోట కేంద్రీకృత ప్రదేశంలో అందుబాటులో ఉండేలా, విక్రేతలు వ్యాపారం చేసుకునే ఆధునిక మార్కెట్ వ్యవస్థ కల్పించమని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేసారు. అప్పటి వరకు వీధి వ్యాపారులపై దౌర్జన్య కర పద్ధతి పాటించ వద్దని మరియు విక్రేతలు తమ వ్యాపారం ద్వారా రహదారి బాటసారులకు, కార్, ద్విచక్ర వాహన దారులకు ఇబ్బంది కలిగించకుండా ఉండాలని హితవు పలికారు. సంబంధిత విషయమై కొంత మంది వసూలు దారు తొత్తులు విపరీత ధోరణి అవలంబిస్తూ మా సంస్థ పై బురద చల్లటం చేస్తున్నారని, 2019 లో మణికొండ మున్సిపాలిటీగా అవతరించిన తర్వాత ఏప్రిల్ 2025 వరకు చట్ట పరిధిలో లేని విధముగా తాయి బజార్ పేరిట టెండర్లు జారీ చేసి, వీధి వ్యాపారుల నుండి రుసుము వసూలు చేసి వారిని ప్రోత్సహించిన అధికారుల అడుగులకు మడుగులు వత్తిన దళారులు ఈరోజు చిరు వ్యాపారుల జీవితాలను వీధుల పాలు చేస్తున్నను గమ్మున ఉండడం విషయమై స్థానిక నివాసులు మంచి చెడు ఇంగిత జ్ఞానం కలిగి ఉన్నందు వలన ఇట్టి దళారుల మాటలకు అసలు విలువ నివ్వరణి ప్రగాఢ విశ్వాసంతొ ఉన్నామని తెలిపారు. వీధి వ్యాపారులు నగర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తు తక్కువ ధరలకు సరుకులు అందిస్తూ తమ కుటుంబాలను పోషించుకొంటూ చట్టబద్ధ రక్షణ లేకపోవడం వలన వారు ఆర్థిక, సామాజిక ఒత్తిడికి గురవుతున్నారు. కావున వీధి అమ్మకాల నియంత్రణ చట్టం 2014 అమలు చేయడానికి వెంటనే టౌన్ వెండింగ్ కమిటీలు వేసి చట్టబద్ధత కలిగిన వెండింగ్ జోన్లు గుర్తించాలనీ, సమగ్ర సర్వే నిర్వహించి అర్హులైన వ్యాపారులకు గుర్తింపు కార్డులు, సర్టిఫికెట్లు ఇవ్వాలనీ అందె లక్ష్మణ్ రావు డిమాండ్ చేసారు.

## సరికొత్త ఆలోచనతో వ్యాపారం ప్రారంభించిన యువ మిత్రులు

**కన్వెన్షన్ హాల్ ప్రారంభం**

**ముఖ్య అతిథిగా బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు మాద్రి పృథ్వీరాజ్**





నగర నిజం ఫిబ్రవరి 25 సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం శాంతినగర్‌కు చెందిన యువ మిత్రులు సరికొత్త ఆలోచనతో వ్యాపార రంగంలో అడుగుపెట్టి మరోసారి విజయమే లక్ష్యమని నిరూపించారు. ధైర్యమైన నిర్ణయం, కష్టపడి పనిచేసే తత్వం, స్పష్టమైన లక్ష్యం ఉంటే ఎదుగుదల ఖాయమనే సందేశాన్ని సమాజానికి అందించారు. పటాన్‌చెరు పరిధిలోని నందిగామలో నూతనంగా నిర్మించిన కన్వెన్షన్ హాల్‌ను ఘనంగాప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక నాయకుడు మాద్రి పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యువ మిత్రులను అభినందిస్తూ, "ఆలోచనలు ఆచరణలో పెట్టినప్పుడు విజయాలు సొంతమవుతాయి. శ్రమ ఎప్పుడూ వృథా కాదు" అని పేర్కొన్నారు. స్థానిక యువత స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయడంఅభినందనీయమని, ఇలాంటి ప్రయత్నాలు మరెందరికో ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు. నూతన కన్వెన్షన్ హాల్ ద్వారా ప్రాంత ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని, వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యువ మిత్రుల నూతన వ్యాపార ప్రయాణం విజయవంతం కావాలని హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేశారు.

## వాలీబాల్ విజేతలకు బహుమతులు అందజేసిన మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి




నగర నిజం ఫిబ్రవరి 25 సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల పరిధిలోని బీసీ కాలనీలో శివరాత్రి జాగారం సందర్భంగా యూత్ సభ్యులు నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ బుధవారంతో ఘనంగా ముగిసింది. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్టుకు జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి రూ. 20,000 నగదు ప్రైజ్ మనీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని, క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. పండుగ పూట ఇలాంటి పోటీలు నిర్వహించి ఐక్యతను చాటడం సంతోషకరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు, యూత్ సభ్యులు నందు, సాయి, గౌస్, లడ్డు, ఘని, సంజు, సాయితో పాటు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్‌లో రెండు సర్టిఫికెట్ కోర్సుల ప్రారంభం




హయత్‌నగర్, ఫిబ్రవరి 25 (నగర నిజం): ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్‌లో రాజనీతి శాస్త్రం మరియు అర్థశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో రెండు సర్టిఫికెట్ కోర్సులను లాంఛనంగా ప్రారంభించారు. రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "అండర్స్టాండింగ్ ది ప్రేంబుల్ ఆఫ్ ది ఇండియన్ కానిస్టిట్యూషన్" అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "ఆర్గానిక్ అగ్రికల్చర్" అంశాలపై ఈ కోర్సులు నిర్వహించబడుతున్నాయి.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన "కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఇందిరా" మాట్లాడుతూ, భారత రాజ్యాంగాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడానికిరాజ్యాంగ ప్రవేశికపై అవగాహన అత్యంత అవసరమని తెలిపారు. రాజనీతి శాస్త్ర విభాగం చేపట్టిన ఈ కోర్సు విద్యార్థులకు రాజ్యాంగ విలువలను సులభంగా గ్రహించేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అలాగే ప్రస్తుత కాలంలో రసాయన ఎరువుల వినియోగం పెరగడంతో భవిష్యత్తులో కాలుష్యం తీవ్ర సమస్యగా మారే అవకాశం ఉందని, ప్రపంచ మానవాళి మనుగడకు జీవ వ్యవసాయం (ఆర్గానిక్ అగ్రికల్చర్) ఉత్తమ పరిష్కారమని వివరించారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన భూమిని అందించాలంటే సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. నరసింహ, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి. శ్రీపతి నాయుడు, అధ్యాపకులు డాక్టర్ ఈ. యాదగిరి రెడ్డి, డాక్టర్ వి. నాగరాజు, అర్థశాస్త్ర అధ్యాపకులు షేక్ మహబూబ్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అధ్యాపకులు డాక్టర్ వి. గీతా నాయక్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో వేములకొండలో రూ.15 లక్షల సీసీ రోడ్డు ప్రారంభం




వలిగొండ, ఫిబ్రవరి 25 ( నగర నిజం ) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని వేములకొండ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ఘనంగా ప్రారంభించారు.చిత్తపురం గ్రామానికి వెళ్లే క్రాస్ రోడ్ నుండి ఫంక్షన్ హాల్ వరకు నిర్మించిన ఈ సీసీ రోడ్డును గ్రామ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం, ఉప సర్పంచ్ అంబటి సాయికుమార్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. గ్రామ ప్రజలకు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రహదారి సమస్యకు ఈ సీసీ రోడ్ నిర్మాణంతో శాశ్వత పరిష్కారం లభించిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యురాలు కట్ల జ్యోతిలక్ష్మి, పులిపంపుల అండాలు, బత్తుల సువర్ణ, కాడిగల్ల రామ నర్సింహ కాడి గల్ల.లింగయ్య, గణబోయిన నరసింహ ఉయ్యాల ఉషయ్య, వింజమూరు లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పులిపంపుల రాములు గౌడ్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఎస్కే రసూల్ తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే అందిస్తున్న సహకారం అభినందనీయమని గ్రామస్థులు కొనియాడారు. ఈ సీసీ రోడ్డుతో వేములకొండ గ్రామ ప్రజల రాకపోకలకు సహకారం కలగడంతో పాటు చిత్తపురం గ్రామానికి వెళ్లే మార్గం మరింత సురక్షితంగా మారిందని తెలిపారు.

# కాంచనపల్లి మాజీ సర్పంచ్ గంగారపు రమేష్‌కు మాతృవియోగం-బీఆర్ఎస్ నాయకుల నివాళులు



వలిగొండ ఫిబ్రవరి 25:( నగర నిజం ) : యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండల పరిధిలో ఉన్న కాంచనపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంగారపు రమేష్ తల్లి గంగారపు బుచ్చమ్మ గారు కన్నుమూశారు. ఆమె మృతిపై కుటుంబ సభ్యులకు, గ్రామస్తులకు తీవ్ర దిగ్భ్రాంతి నెలకొంది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంగారపు బుచ్చమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షులు దేగల పాండు యాదవ్, మాజీ జడ్పీటీసీ మొగుళ్ళ శ్రీనివాస్, సర్పంచులు మమతా నరేందర్ రెడ్డి, ఆవుల నర్సింహా, బోడిగే లింగస్వామి, మొటే జంగమ్మ, లింగస్వామి, పల్సమ్ రమేష్, కోమిరెల్లి బాలకృష్ణా రెడ్డి, నర్సింహా, మహేష్, సత్యనారాయణ, నరేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ బాలికల వసతి గృహాన్ని అధికారుల సందర్శన 10వ తరగతి విద్యార్థినులకు మార్గనిర్దేశం



వలిగొండ ఫిబ్రవరి25( నగర నిజం ) మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ జలందర్ రెడ్డి గారు, మండల తహసీల్దార్ (ఎంఆర్ఓ) మండల విద్యా అధికారి శ్రీ భాస్కర్ గారు మరియు ప్రత్యేక అధికారి శ్రీమతి దుర్గా గారు కలిసి కేజీబీవీ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వారు 10వ తరగతి విద్యార్థినులతో ప్రత్యేకంగా సమావేశమై పాఠశాలలో అందిస్తున్న భోజన నాణ్యత, వడ్డించే ఆహార పదార్థాల పరిమాణం మరియు వాటి తరచుదనం, ఉపాధ్యాయుల అందుబాటు, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సదుపాయాల లభ్యత వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.అధికారులు విద్యార్థినులకు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత అధికారులకు సరైన మార్గం ద్వారా తెలియజేయాలని సూచించారు. అలాగే 10వ తరగతి బోర్డు పరీక్షల సన్నాహకాలపై ఆరా తీసి, పరీక్షలను సులభంగా విజయవంతంగా రాయడానికి అనుసరించాల్సిన చిట్కాలు మరియు పద్ధతులపై మార్గనిర్దేశం చేశారు.కేజీబీవీ విద్యాసంస్థ 10వ తరగతి ఫలితాలలో అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షిస్తూ, విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరుచుకుని భవిష్యత్తులో ఉన్నతాధికారులుగా ఎదిగి తల్లిదండ్రులకు, చదివిన విద్యాసంస్థలకు గర్వకారణంగా నిలవాలని ప్రోత్సహించారు.

# జీవశాస్త్ర రిసోర్స్ పర్సన్స్‌కి ఘన సన్మానం



రాయికల్ ఫిబ్రవరి 25 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ కాంప్లెక్స్ మీటింగ్ లో రాయికల్,మేడిపల్లి,భీమారం మండలాల జీవశాస్త్ర ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం జరిగింది 2025-26 విద్య సంవత్సరంలో రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన నరేష్, కార్తీక్,రజితలను స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పోరండ్ల కిరణ్ గారు ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో కిరణ్ గారు మాట్లాడుతూ ....జీవశాస్త్రము రోజురోజు కొత్త విషయాలు తెలుసుకుంటూ మానవాళికి నిత్యజీవితంలో ఉపయోగపడే విధంగా పిల్లలకు బోధించాలని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో మూడు మండలాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ మండల కేంద్రంలో విద్యార్థులతో వెళుతున్న టాటా మ్యాజిక్ బోల్తా పలువురు విద్యార్థులకు గాయాలు





మల్లాపూర్ మండలం ఫిబ్రవరి 25 (నగర నిజం) జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలో ఈరోజు ఉదయం వాల్గొండ గ్రామం నుండి మల్లాపూర్ ప్రైవేట్ పాఠశాలకు విద్యార్థులను తరలిస్తున్న ప్రవేట్ పాఠశాల వాహనం (టాటా మ్యాజిక్) బోల్తా పడిన ఘటనలో వాల్గొండ కు చెందిన నవ్య దీప్తి, రష్మిక ,రితిక, సునయన, విద్యార్థినులకు గాయాలయ్యాయి. వీరిని జగిత్యాలలోని ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మిగతా వారికి స్వల్ప గాయాలవడంతో మల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి ఇంటికి పంపించారు.

# అనుమతులు లేని కళాశాలలో ఇంటర్ పాఠాలు

**విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం!**

**శ్రీ అభిదా జూనియర్ కాలేజీపై ఆరోపణల వెల్లువ..**

**జిల్లా అధికారుల నిర్లక్ష్యంపై తల్లిదండ్రుల ఆగ్రహం**


నగర నిజం ఫిబ్రవరి 25 సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం భానూరు గ్రామంలోని శ్రీ అభిదా జూనియర్ కళాశాల వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇంటర్మీడియట్ బోర్డు నుండి ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే ఈ విద్యాసంస్థ యథేచ్ఛగా తరగతులు నిర్వహిస్తున్నట్లు తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టి సాగుతున్న ఈ దందాను చూసి స్థానికులు, తల్లిదండ్రులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్న తరుణంలో ఈ కళాశాల అసలు రంగు బయటపడింది.విద్యార్థులకు హాల్ టికెట్లు ఇతర గుర్తింపు పొందిన కళాశాలల పేర్లతో జారీ చేసి, తరగతులు మాత్రం అనుమతులు లేని అభిదా జూనియర్ కళాశాలలోనే నిర్వహించినట్లు సమాచారం. పరీక్షల సమయంలో ఈ విషయం వెలుగులోకి రావడంతో తమ పిల్లల విద్యార్హత చెల్లుబాటు అవుతుందో లేదోనని తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఇంత జరుగుతున్నా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు కనీసం అటువైపు చూడకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వారి అండదండలతోనే యాజమాన్యం విచ్చలవిడిగా వ్యవహరిస్తోందని తల్లిదండ్రులు మండిపడుతున్నారు.మా పిల్లల భవిష్యత్తు ఏమవుతుందోనని భయంగా ఉంది. అనుమతులు లేని కాలేజీలో పాఠాలు చెప్పి, వేరే కాలేజీ పేరుతో హాల్ టికెట్లు ఇవ్వడం ఏంటి? ఇంటర్ బోర్డు నిబంధనలు ఇక్కడ అమలవుతున్నాయా లేదా?" అని పలువురు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి భానూరులోని శ్రీ అభిదా జూనియర్ కళాశాలపై విచారణ జరపాలని, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమంగా నడుస్తున్న కాలేజీలను మూసివేసి విద్యార్థుల విద్యాసంవత్సరం వృథా కాకుండా చూడాలని కోరుతున్నారు.

# ఈశ్వరీబాయి స్ఫూర్తితో సమానత్వ జ్యోతి జహీరాబాద్ దళిత నాయకుడు నరసయ్య పాల్గొనగా స్మారక పురస్కార వేడుకలు




కుత్బుల్లాపూర్, 25 ఫిబ్రవరి (నగర నిజం ప్రతినిధి):తెలంగాణ భాషా మరియు సాంస్కృతిక శాఖ, ఈశ్వరీబాయి స్మారక ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈశ్వరీబాయి స్మారక పురస్కార ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. దళిత సమాజ అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన దళిత బాంధవి జెట్టి ఈశ్వరీబాయి సేవలను స్మరించుకుంటూ, సమానత్వం -- స్ఫూర్తి -- చైతన్యం అనే భావనలతో ఈ కార్యక్రమం జరిగింది.సామాజిక సేవలో విశిష్ట సేవలందించిన డాక్టర్ జె. బి. రాజు ఈ సంవత్సరం పురస్కార గ్రహీతగా గౌరవించబడ్డారు. ఆయనకు పురస్కారాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి మరియు మాజీ మంత్రి గీతారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ -- ఈశ్వరీబాయి చూపిన మార్గం నేటి తరాలకు న్యాయం, సమానత్వం, విద్యా సాధన దిశగా మార్గదర్శకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో కుసుమ భోగరాజు ఆదర్శ ఫౌండేషన్ సభ్యులు, డాక్టర్ నాగేశ్వరరావు (ఉస్మానియా విశ్వవిద్యాలయ దంత విభాగం మాజీ అధికారి), పలువురు విద్యావేత్తలు, సాహితీవేత్తలు, సామాజికవేత్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జహీరాబాద్ దళిత నాయకుడు నరసయ్య తన బృందంతో కలిసి హాజరై, ఈశ్వరీబాయి స్ఫూర్తిని స్మరించారు. ఆయన మాట్లాడుతూ -- సమానత్వం కోసం ఆమె చేసిన పోరాటం ప్రతి దళితునికి వెలుగునిచ్చిందని, ఆ త్యాగమార్గం నుంచి తాము స్ఫూర్తి పొందుతున్నామని అన్నారు. జహీరాబాద్ ప్రతినిధులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.వక్తలు చివరగా పేర్కొంటూ ఈశ్వరీబాయి జీవితం దళిత చైతన్యానికి ప్రతీకగా నిలిచిందని, ఆమె సేవలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు.కార్యక్రమం ముగింపులో ఈశ్వరీబాయి స్ఫూర్తిని స్మరించుతూ మౌనం పాటించి నివాళులు అర్పించారు.

# మెట్‌పల్లి ఆర్డీవో నరసింహారావు




**మెట్ పల్లి మండలం ఫిబ్రవరి 25(నగర నిజం) జగిత్యాల జిల్లా మెట్ పల్లి ఆర్డీవో గా నరసింహారావు, గతంలో ఖమ్మంలో పని చేశారు. మెట్ పల్లి లో పనిచేసిన ఆర్డీవో శ్రీనివాస్ ను ఖమ్మం కు బదిలీ చేశారు. మెట్ పల్లి ఆర్డిఓ గా నరసింహారావు, ఖమ్మం ఆర్ డి ఓ గా శ్రీనివాస్ ను బదిలీ చేస్తూ ప్రభుత్వ కార్యదర్శి లోకేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.**

## సంక్షేమ పథకాలు సక్రమంగా ప్రతి అర్హుడికి లాభం చేకూరేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు.




వనపర్తి జిల్లా: నగర నిజం ఫిబ్రవరి 25 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) వనపర్తి జిల్లా కేంద్రంలోని బుధవారం నాడు కలెక్టరేట్ లోని సమావేశంలో కొల్లాపూర్ నియోజకవర్గం పరిధి వీపనగండ్ల మండలానికి సంబందించిన రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఇల్లు మంజూరు అయినప్పటికీ నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణం ప్రారంభించకపోవడానికి గల కారణాలను వ్యక్తిగతంగా తెలుసుకుని తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇళ్ల నిర్మాణం ఆలస్యం అవుతున్నట్లయితే, స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు కల్పించి వారికి సహకరించాలని మంత్రి స్పష్టం చేశారు. లబ్ధిదారులు అధిక వడ్డీ రుణాలు లేదా అప్పులు చేయకుండా అధికారులు అవగాహన కల్పించాలని చెప్పారు.ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారం, ప్రభుత్వం నిర్ణయించిన ఆర్థిక సహాయంతోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పథకం సక్రమంగా అమలవుతూ ప్రతి అర్హుడికి లాభం చేకూరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా వీపనగండ్ల మండల పరిధిలో ఆయా గ్రామాల్లో రైతుల భూ సమస్యల పైన వచ్చిన అర్జీలపై మంత్రి సమీక్షించారు. వీపనగండ్ల గ్రామానికి సంబంధించి సర్వే నెంబర్లు 389, 399,400,588,589లలో రెండు వర్గాల మధ్య ఉన్న భూ సమస్యను వెరిఫై చేసి పరిష్కరించి న్యాయం చేయాల్సిందిగా అధికారులకు సూచించారు. దాంతోపాటుగా మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి రైతులు పెట్టుకున్న భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను సత్వరం పరిష్కరించి న్యాయం చేకూర్చాలన్నారు. రైతులు ప్రజల అర్జీలకు సంబంధిత అధికారులు జవాబుదారీతనంతో బదులు ఇవ్వాలని తెలియజేశారు. రైతులపై ఫిర్యాదులపై తహసిల్దార్లు క్షేత్రస్థాయికి వెళ్లి వెరిఫై చేసి సమస్య పరిష్కారం దిశగా మార్గం చూపాలన్నారు. రాబోయే 15 రోజుల్లో రైతుల అర్జీలు అన్నిటిని పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు ఏ స్థాయి వారైనా సరే చట్ట విరుద్ధంగా పనిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, ఇతర అధికారులు, వీపనగండ్ల మండల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## శుభ కార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి





నగర నిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 25 :తాండూరు పట్టణంలో జరిగిన పలు వివాహాలకు స్థానిక బీఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి పైలెట్ రోహిత్ రెడ్డి హాజరయ్యారు. తాండూరులోని వినాయక కన్వెన్షన్, వెంకోబా, ఆర్యవైశ్య, వీరశైవ కల్యాణ మండపాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను పైలెట్ రోహిత్ రెడ్డి ఆశీర్వదించారు.అదేవిధంగా మహబూబనగర్ లో పార్టీ సీనియర్ నాయకుడు మారేపల్లి వెంకట్ రెడ్డి కుమారుడి వివాహానికి పైలెట్ రోహిత్ రెడ్డి హజరయ్యారు.ఈ శుభకార్యా కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్ చారి, మహిళా అధ్యక్షురాలు శకుంతల, మాజీ వైస్ ఎంపీపీలు స్వరూపా, అన్నపూర్ణ, నాయకులు సంతోష్ గౌడ్, రుద్రు పాటిల్, ఉమాశంకర్, వీరన్న, వెంకట్ చారి, రాకేష్ గౌడ్, నాగార్జున, కిషోర్ గౌడ్, టిప్పు, అస్ఫక్ తదితరులు ఉన్నారు.

## సయ్యద్ క్యాటరర్స్ హలీం సెంటర్లలో రుచికరమైన స్వచ్ఛమైన చికెన్ హలీం లభ్యం





ఎల్బీనగర్ /నగర నిజం : ప్రొపెరైటర్ సయ్యద్ మహమూద్ నేత్రుత్వంలో ఏర్పాటు చేసిన సయ్యద్ క్యాటరర్స్ హలీం సెంటర్లలో రుచికరమైన స్వచ్ఛమైన చికెన్ హలీం లభిస్తుంది . ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి సయ్యద్ క్యాటరర్స్ ఆధ్వర్యంలో హలిం సెంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు మంచి హలీం రుచుని అందజేస్తున్నట్లు తెలిపారు. మావి మొత్తం నాలుగు బ్రాంచీలను ఒకటి మీర్పేట్ బస్ స్టాప్ వద్ద ఉందని, రెండవది జెడ్పి రోడ్ లో ఉందని, మూడవది జిల్లెలగూడ చౌరస్తాలో ఉందని, నాలుగోవది చంపాపేట్ కొటాక్ మహీంద్రా బ్యాంక్ ఎదురుగా ఉందని తెలిపారు. తరతరాలుగా వారసత్వంగా మేము హలీమ్ ని ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. మా దగ్గర చాలా రుచికరంగా హలీమ్ ఉంటుందని వచ్చిన వారు మళ్లీమళ్లీ వస్తారని అన్నారు. హలీం చాలా రీజనబుల్ అని అన్నారు. కావున ఒక్కసారి ఇక్కడికి విచ్చేయండి మా హలీమ్ రుచిని ఆస్వాదించండి అని కోరారు. మేము క్యాటరింగ్ ఆర్డర్స్ కూడా తీసుకుంటామని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు 9666163466 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.






# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా : మహేష్ గౌడ్



మూల మహేష్ గౌడ్

తారామతి పేట్, ఫిబ్రవరి 25 (నగర నిజం) :తారామతి పేట్ గ్రామం జిహెచ్ఎంసి పరిధిలో విలీనం అయిన నేపథ్యంలో తారామతి పేట్, బాచారం, గౌరెల్లి, కుత్బుల్లాపూర్, తిమ్మాగూడ గ్రామాలను కలిపి రానున్న ఎన్నికల కోసం కుంట్లూరు డివిజన్ నంబర్ 51గా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి తాను ముందుకు వస్తున్నట్లు మూల మహేష్ గౌడ్ వెల్లడించారు. ఈ సందర్భంగా నాలుగు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా సహకరించి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు.గతంలో తారామతి పేట్ గ్రామానికి తన తండ్రి 30 సంవత్సరాల పాటు సర్పంచ్గా సేవలందించి ప్రజల నమ్మకాన్ని సంపాదించారని తెలిపారు. అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ తాను కూడా ఎంపీటీసీగా మండల ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించానని గుర్తు చేశారు. అలాగే గ్రామ సర్పంచ్గా ఉన్న సమయంలో కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, తాగునీటి సదుపాయాలు వంటి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలోని అన్ని దేవాలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేశానని అన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు. పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటానని పేర్కొన్నారు.నాలుగు గ్రామాల్లో నివసించే యువతకు ప్రభుత్వ భూమిని కేటాయించి క్రీడా మైదానాలు ఏర్పాటు చేసి క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తానని తెలిపారు. ప్రతి గ్రామంలో బస్తీ దవాఖాన ఏర్పాటు చేసి ప్రభుత్వ వైద్యులు ప్రతిరోజు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. చెక్కర వ్యాధి బాధితులు బీపీ బాధితులకు నెలకు సరిపడా ఉచిత మందులు అందే విధంగా ప్రణాళిక రూపొందిస్తానని చెప్పారు.ప్రతిరోజు స్వచ్ఛమైన తాగునీరు అందేలా శాశ్వత ఏర్పాట్లు చేస్తానని స్పష్టం చేశారు. గర్భిణీ మహిళలకు ప్రత్యేకంగా మహిళా వైద్యులను నియమించి సమగ్ర వైద్యం అందేలా చూస్తానని తెలిపారు. విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలే ప్రాధాన్యంగా నాలుగు గ్రామాల సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని మహేష్ గౌడ్ తెలిపారు. ప్రజలు ఆశీర్వదిస్తే మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపిస్తానని ఆయన అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు పూర్తి స్థాయి సంక్షేమం



అబ్దుల్లాపూర్ మెట్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మాజీ కో ఆర్డినేటర్ మూల ప్రవీణ్ కుమార్ గౌడ్

అబ్దుల్లాపూర్ మెట్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మాజీ కోఆర్డినేటర్ మూల ప్రవీణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజలకు నిజమైన సంక్షేమ పథకాలు అందేది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి వారికి నేరుగా ఉపయోగపడే విధంగా పాలన సాగిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు.గ్రామీణ ప్రజల జీవన స్థాయి మెరుగుపడాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే పథకాలు, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు, యువతకు ఉపాధి కల్పన వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని చెప్పారు. రైతాంగానికి పెట్టుబడి సహాయం అందించే విధానాలు, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే చర్యలు ప్రజలకు మేలు చేస్తున్నాయని అన్నారు.విద్య రంగంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వైద్య రంగంలో ఉచిత వైద్య సేవలు విస్తరించడం ద్వారా పేద ప్రజలపై పడే ఖర్చు భారం తగ్గుతోందని వివరించారు. గృహ వసతి పథకాల ద్వారా నిరుపేదలకు సొంత ఇల్లు కలగడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేకతగా పేర్కొన్నారు.ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కార మార్గాలు చూపే పాలన కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. రాబోయే రోజుల్లో మరింత విస్తృతమైన సంక్షేమ కార్యక్రమాలు అమలులోకి రానున్నాయని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉంచి సహకరిస్తే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉంటుందని మూల ప్రవీణ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

